**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.12.2018.**

# ఇంటిలో దొంగతనం చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.227/2018 సెక్షన్ 457, 380 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, కొత్తపేటకు చెందిన వర్రె గురు శివకుమార్(37)పై ది.20.12.2018న 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు ఐదు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

పై కేసుకు సంబంధించి విజయవాడ, సూర్యారావు పేట, దుర్గ అగ్రహారం, కొత్తవంతెనకు చెందిన పర్వతనేని పవన్‌కుమార్(69) అను ది.27.6.2018న తలుపులు వేసుకుని ఇంటిలో పడుకుని ఉండగా అర్ధరాత్రి సమయంలో పై నిందితుడు ఇంటి తలుపులు పగలకొట్టి ఇంటిలోని టి.వి దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యరావుపేట పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ రామస్వామి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ఎస్.ఐ శ్రీ ఎ.డి.ఎల్ జనార్ధన గారు నిందితుడైన విజయవాడ, కొత్తపేటకు చెందిన వర్రె గురు శివకుమార్(37)ను, ది.07.07.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకులో నిందితుడైన విజయవాడ, కొత్తపేటకు చెందిన వర్రె గురు శివకుమార్(37) న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు ది.20.12.18న నిందితునకు ఐదు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---